వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో పెద్దకొత్తపల్లి విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర-మద్దిపాడు : జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, డిఎంహెచ్వో , డిసిఇబి ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో మంగళవారం వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. పెద్దకొత్తపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న చల్లా మమత వ్యాసరచనలో ప్రథమ స్థానం, వక్తృత్వ పోటీ లో ద్వితీయ స్థానం సాధించింది. కలెక్టర్ దినేష్ కుమార్ మమతను అభినందిస్తూ రూ.10వేలు, రూ. 5వేల చెక్కులను స్పందన హాలు లో అందజేశారు. ప్రధానోపాధ్యాయులు కె. వసంతకుమారి, ఉపాధ్యాయులు, సిబ్బంది మమతను అభినందించారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

పోస్టర్ ప్రదర్శనలో బూదవాడ విద్యార్థినికి ప్రథమ బహుమతి

విశాలాంధ్ర-జెపంగులూరు : జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా సోమవారం జరిగిన జిల్లాస్థాయి పోస్టర్ ప్రదర్శన పోటీలో బూదవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని సాధ్విక ప్రథమ బహుమతి సాధించింది. "సేవ్ ద గర్ల్ చైల్డ్ నార్మ్ "అనే అంశంపై పోస్టర్ ప్రదర్శన పోటీ బాపట్లలోని ఏబీఎమ్ హైస్కూల్లో మంగళవారం జరిగింది. ప్రథమ స్థానం దక్కించుకుని రూ.10 వేల బహుమతిని చీరాలలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో కలెక్టర్ విజయ్ కృష్ణన్ చేతుల మీదుగా సాధ్విక అందుకున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు ఐ అనిత తెలియజేశారు. సాధ్విక, గైడ్ టీచర్ సుధవాణిని ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-హనుమంతుని పాడు : మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో మంగళవారం రిపబ్లిక్ డే పురస్కరించుకొని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు వాలీబాల్ పోటీలను టీడీపీ నేత, విద్యా కమిటీ చైర్మన్ సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి ప్రారంభించారు. విద్యార్థి దశ నుంచి విద్యతోపాటు ఆట పాటల పట్ల ఆసక్తి పెంపొందించాల్సిన అవసరం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందన్నారు. గెలుపోటములతో సంబంధం లేకుండా యువత క్రీడలలో నైపుణ్యాన్ని సాధించాలని అన్నారు. హెడ్మాస్టర్ సిహెచ్ సుబ్రమణ్యం, పి.ఈ.టి. షేక్ జిలాని, విద్యార్థులు పాల్గొన్నారు.

కంటి అద్దాల పంపిణీ

విశాలాంధ్ర-యద్దనపూడి : స్థానిక గురుకుల పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేశారు. డాక్టర్ వి వీరబ్రహ్మం, సిహెచ్ఓ టీవీఎస్ ప్రసాద్, హెచ్ఈఓ జయ కుమార్, ఏపీ ఎన్జీవో అధ్యక్షులు చంద్రశేఖర్, పి రారాజు, సునంద, ఏఎన్ఎం తిరుమల, ప్రిన్సిపాల్ జి ప్రమీల పాల్గొన్నారు.

పరిటాల రవీంద్రకు ఘన నివాళి

విశాలాంధ్ర-పామూరు : స్థానిక శేషు మహల్ ఆవరణలోని టిడిపి కార్యాలయంలో మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 18వ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. తొలుత ఇయన చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించారు. బొల్లా మాల్యాద్రి చౌదరి, మోరుబోయిన హుస్సేన్‌రావు యాదవ్, యస్.కె ఖాజా రాంతుల్లా, పందిటి హరీష్, మన్నం రమణయ్య, సయ్యద్ అమీర్ బాబు, ప్రభాకర్ చౌదరి, షేక్ గౌస్ బాషా, దేవరపు మాల్యాద్రి, ఉప్పలపాటి హరిబాబు, ముబీన మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి...

విశాలాంధ్ర-అద్దంకి ; దివంగత పరిటాల రవీంద్ర వర్ధంతిని మంగళవారం అద్దంకి పరిటాల యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సింగరకొండ రోడ్డులోని బధిరుల ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రవీంద్ర చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు భోజన వసతి కల్పించి భోజనం వడ్డించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

విశాలాంధ్ర-తర్లుపాడు :రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన లింగారెడ్డి కాలనీ సమీపంలో మంగళవారం మధ్యాహ్నం జరిగింది. కలుజువ్వలపాడు పంచాయతీలో గలలింగారెడ్డి కాలనీకి సమీపాన ఫారెస్ట్ హైటెక్ నర్సరీ ఎదురుగా మార్కాపురం పట్టణంలోని కొండారెడ్డి కాలనీకి చెందిన విభూది పెద్ద మౌలాలి (35), పఠె సుబ్బరాయుడు (33) సొంత పనుల నిమిత్తం మోటర్ బైక్ పై ఒంగోలు వెళ్తుండగా మార్కాపురం డిపో నుండి ఏపీ 27 జెడ్ 0322 నెంబర్ గల ఎక్స్ప్రెస్ ఆర్టీసీ బస్సు ఒంగోలుకు వెళుతున్న సమయంలో మోటార్ బైక్‌ని వెనక ఢీకొనడంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పొదిలి సీఐ యు సుధాకర్‌బాబు, తాడివారిపల్లి ఎస్ఐవి ముక్కంటి వారి సిబ్బందితో సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకున్నారు. మృతులను మార్కాపురం ఏరియల్ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. అనంతరం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతులిరువురికి భార్యా పిల్లలు ఉన్నారు. బంధుమిత్రులు సంఘటన స్థలానికి చేరుకొని తమ పిల్లలకు దిక్కెవరు అంటూ దిక్కులు పిక్కటించేలా రోదించారు.

ప్రశంసలతో నూతనోత్సాహం

విశాలాంధ్ర-కంభం : విద్యార్థిని విద్యార్థుల్లో ప్రశంసలు నూతనోఉత్సాహాన్ని ప్రేరేపిస్తాయని మండల విద్యాశాఖాధికారి బి మాల్యాద్రి పేర్కొన్నారు. మంగళవారం నెహ్రూ నగర్‌లోని శ్రీ శ్రీనివాస ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాలను ఎంఈఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, రికార్డులను అభ్యసన సామర్థ్యాలను, మధ్యాహ్న భోజనాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠ్య ప్రణాళికలు, వార్షిక ప్రణాళిక, సంస్థాగత ప్రణాళికలను పరిశీలించారు. డ్రాప్‌ఔట్ రిజిస్టరు పాఠశాలలలో తప్పనిసరిగా ఉండాలనీ, పాఠశాలకు దీర్ఘకాలికంగా హాజరు కాని విద్యార్థుల వివరాలు నమోదుచేసి సిఆర్పిలకు సమాచారం మందించాలని అన్నారు. అనంతరం ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ స్థానాల్లో రాణించిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులను అందించారు. కరస్పాండెంట్ శ్రీదేవి, ప్రధానోపాధ్యాయుడు వి బాలలింగయ్య సిఆర్పీ. మురళీమోహన్, కాలే శివాజీ పాల్గొన్నారు.

ప్రజానాయకుడు పరిటాల

విశాలాంధ్ర-ఒంగోలు: స్థానిక 36వ డివిజన్ పరిధిలోగల నిర్మల్ నగర్ వద్ద ప్రజానాయకుడు పరిటాల రవి వర్ధంతిని డివిజన్ నాయకులు దాయినేని ధర్మ, నల్లూరి ప్రదీప్, జి.ఎస్.ఆర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. నిర్వాహకులు మాట్లాడుతూ ఆశయంలోనూ ఆలోచనలోనూ ఆవేశంలోనూ తనకు తానే సాటి అని నిరూపించుకొని ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయినటువంటి నాయకుడు పరిటాల రవి అని అన్నారు. రవి ఆశయాలను, ఆలోచనలను ముందుకు తీసుకెళ్తామని తెలియజేశారు. మంత్రి శీను, కామేపల్లి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరరావు, గుర్రాల రాజు విమల్, శశికాంత్ భూషణ్, హగ్గయ్య రాజ్, చుండి శ్యామ్, బందారు మదన్, నాగూర్ కుమార్, గోగినేని శ్రీనివాసరావు, బోడపాటి వెంకట్, రాజేష్, ఎస్ కే బడే సాహెబ్, సెల్వం,రావుల పద్మజ, కుసుమ కుమారి, నాలం నరసింహా, టి అనంతమ్మ, బీరం అరుణ రెడ్డి, శేషమ్మ, పెద్ది శెట్టి వరలక్ష్మి, పావని, పద్మజ పాల్గొన్నారు.

ఆడబిడ్డను అక్కున చేర్చుకుందాం

యద్దనపూడి

కురిచేడు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : బాలికలు ఉన్నత చదువు చదవాలని విద్యాశాఖ అధికారి పి ఆంజనేయులు అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం మంగళవారం సార్డ్ సంస్థ పర్యవేక్షణలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ప్రిన్సిపాల్ తిరుమల దేవి అధ్యక్షతన జరిగింది. ఆంజనేయులు మాట్లాడుతూ, ఆడబిడ్డను పుట్టనిద్దాం, బతకానిద్దాం, ఎదగానిద్దాం అనే నినాదంతో ముందుకు వెళ్ళాలన్నారు. సమాజంలో బాలిక ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు. ఆర్థికంగా, సామజికంగా, రాజకీయంగా, విద్యా రంగంలో ఎదిగి భావి, భారత దేశానికీ ఎంతో పేరు ప్రఖ్యాతులు తేవాలన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, జీవిత లక్ష్యాలను ఏర్పరచుకొని అన్ని రంగాలలో ముందుండాలన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సుభాషిని మాట్లాడుతూ స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళా ఉపాధ్యాయులు సావిత్రి భాయి పూలే అని తెలిపారు. అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

యద్దనపూడి...

విశాలాంధ్ర-యద్దనపూడి : స్థానిక గురుకుల పాఠశాలలో మంగళవారం జాతీయ బాలికల దినోత్సవాన్ని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కృష్ణకుమారి, సూపర్వైజర్ షేక్ మీరాబి, తహసిల్దార్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో బాలికల హక్కులను కాపాడాలని అన్నారు. విద్యా, ఆరోగ్యం , పౌష్టికాహారానికి ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. బాల్య వివాహాలు నివారించాలన్నారు. ప్రిన్సిపాల్ దుర్గాదేవి, టి.రమాదేవి యద్దనపూడి, అనంతవరం, యనమదల, సూరవరపుపల్లె, చింతపల్లిపాడు, అంగన్వాడీ టీచర్లు వైద్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

మున్సిపల్ హైస్కూల్లో ప్రధాన ఉపాధ్యాయుడు బేతాళ సాల్మన్ అధ్యక్షతన డెబిట్ కాంపిటేషన్, వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందించారు. కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండి డాక్టర్ తాడివలస దేవరాజు,మునిర్ ఖాన్ , ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ మాస్టర్ భాను చంద్రమూర్తి, రాజేంద్రప్రసాద్, గాంధీ, కృష్ణ మోహన్, చంద్ర శేఖర్, కుమార్, శ్రీను, సుశీల, మాధవి, ప్రసన్న, బషీర్, రేవతి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

బొడ్డి కూరపాడులో

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని బొడ్డి కూరపాడు మండల పరిషత్తు ప్రాథమిక ఎస్‌సివిఆర్ పాఠశాలలో మంగళవారం జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు పోలంరెడ్డి సుబ్బారెడ్డి బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. బాలురు పూల బొకేలతో బాలికలకు జాతీయ బాలికల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

బాలికలను రక్షించాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : ఎక్కడ బాలికలు గౌరవించబడతారో, అక్కడ సమాజం గౌరవించబడుతుందని ఎంపీడీవో కే యుగ కీర్తి అన్నారు. తాళ్లూరులో మంగళవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. బాలికలను రక్షించాలి, బాలికలను కాపాడాలని అంటూ నినాదం చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఒంగోలు బస్టాండ్ సెంటర్లో మానవహారం ఏర్పాటు చేశారు. తదుపరి ఐసిడిఎస్ కార్యాలయం వద్ద బాలికలకు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ బాలికలను సంరక్షించాలని ఇది అందరి బాధ్యత అని అన్నారు. మేకల చార్లెస్ సర్జన్, ఎంఈఓ గురజాల సుబ్బయ్య, ఎస్ఓ సుజిత, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, కస్తూరిబా గాంధీ పాఠశాల బాలికలు, సిబ్బంది పాల్గొన్నారు.

యర్రగొండపాలెం

వివక్ష విడనాడాలి

విశాలాంధ్ర-మార్కాపురం : బాలికలు ఎదుర్కొంటున్న వివక్ష, అసమానతల నిర్మూలనే లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు మార్కాపురం జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. రాహుల్ తెలిపారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా పట్టణంలో మహిళలతో ప్రదర్శన జరిగింది. భ్రూణ హత్యలను నివారించాలని, విద్య, వైద్యం, ఉద్యోగం, పోషణ విషయాలలో బాలికలపై వివక్ష చూపించకుండా బాలికలకు సమాన హక్కులు కల్పించాలని అరవింద ఘోష్ పట్టణ వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాజశేఖర్ తెలిపారు. సూపర్వైజర్లు బి శ్రీకాంత్,సాంబిరెడ్డి, ఆర్ నాగేంద్రరెడ్డి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

చదువు భవిష్యత్‌కు వెలుగు

విశాలాంధ్ర-పీసీపల్లి : పెదయిర్లపాడు జిల్లా పరిషత్ హై స్కూల్‌లో మహిళాశిశు సంక్షేమ శాఖ స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు ఎస్కె నాయిబ్ రసూల్ ఆధ్వర్యంలో మంగళవారం బాలికల దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు ఎస్.కె నాయబ్ రసూల్ మాట్లాడుతూ బాలికల చదువు భవిష్యత్తుకు వెలుగని విద్యార్థులు సరోజినీ నాయుడు సావిత్రిబాయి పూలేలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఆడపిల్లను చదివిద్దాం ఆడపిల్లను రక్షిద్దాం అంటూ ర్యాలీ నిర్వహించారు. ఎల్ అనురాధ, పోతులూరయ్య, కుమారి మహాలక్ష్మి, లింగాలదిన్నె సఫల రజని లక్ష్మి, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యంతో ఎదగాలి

విశాలాంధ్ర-చీరాల : బాలికలు ఉన్నత లక్ష్యంతో ఎదగాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అన్నారు. మంగళవారం కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో బాలికల విద్య కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. పాఠశాలల్లో డ్రాప్ ఔట్స్ ఉండకూడదని, తల్లిదండ్రులను గౌరవిస్తు క్రమ శిక్షణతో ఉండాలని సూచించారు. ఆత్మాభిమానంతో తమ కాళ్ళపై తాము నిలబడాలని అన్నారు. బాలికలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన తరువాతనే వివాహాలు చేసుకోవాలని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో బాలికలకు వ్యాసరచన, వక్తృత్వ, పెయింటింగ్ పోటీలను నిర్వహించారు. విజేతలకు నగదు పురస్కారాన్ని కలెక్టర్ అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులని ఆకట్టుకున్నాయి.

జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి సరోజిని, జిల్లా సైన్స్ ఆఫీసర్ సాధిక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లను రక్షిద్దాం ... చదివిద్దాం...

విశాలాంధ్ర-కనిగిరి : సమాజంలో బాలికలు అన్ని రంగాలలో రాణించాలని మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. ఐసిడిఎస్, సర్వశిక్ష అభియాన్ సహకారంతో మండల న్యాయ సేవ అధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం వేడుకలు మంగళవారం బాలికల ఉన్నత పాఠశాలలో జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన గఫార్ మాట్లాడుతూ, బాలబాలికల మధ్య తేడాలు చూపవద్దని తల్లిదండ్రులకు సూచించారు. బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఐసిడిఎస్ కనిగిరి ప్రాజెక్ట్ అధికారిణి సంగీత లక్ష్మి సూచించారు. బాల్య వివాహాల నివారణకు కలిసికట్టుగా కృషి చేద్దామన్నారు. ఏటా జనవరి 24న జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించి బాలికల్లో మనోధైర్యాన్ని పెంపొందించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. భ్రూణ హత్యల నిరోధాన్ని సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్రకాశం జిల్లా ఎస్‌బిసిసి కోఆర్డినేటర్ కిరణ్ కుమార్, హెచ్ఎం వి భారతి, ఎమ్మెస్సార్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుమతి, పారా లీగల్ వాలంటీర్ రమేష్ బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పీసీపల్లి

మార్కాపురం

తాళ్లూరు

మాట్లాడుతున్న దేవరాజు

లక్ష్యం పెట్టుకొని చదవాలని పిలుపు నిచ్చారు. అనంతరం ఎస్ఎ1 పరీక్షల్లో మెరిసిన బాలికలకు బహుమతులు అందజేశారు. ముందుగా బాలికలతో ర్యాలీ నిర్వహించారు. సీఆర్పీ అర్జున్, సార్డ్ సంస్థ టీమ్ భాగ్య లక్ష్మి, మరియబాబు, మహాలక్ష్మి, అంకయ్య, మార్తమ్మ, సుప్రియ, గురవయ్య, ఉపాధ్యా బృందం పాల్గొన్నారు.

కేజీబీవీలో...

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ పద్మావతి అధ్యక్షతన జాతీయ బాలికల దినోత్సవం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల అభివృద్ధి అధికారి ఒట్టికూటి భవ్య మాట్లాడుతూ విద్య,ఆరోగ్యం, ఉద్యోగం, సామాజిక అభివృద్ధి అనేవి బాలికల అభ్యున్నతికి నాలుగు మూల స్తంభాలు అన్నారు. ఎంఈవో వస్త్రం నాయక్ మాట్లాడుతూ స్త్రీ ఒక శక్తి లా అన్ని ఉద్యోగ రంగాలలో రాణించాలన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు జేబీ రామారావు మాట్లాడుతూ బాలికలు ఉన్నత విద్యను అభ్యసించాలని అన్నారు. స్పెషల్ ఆఫీసర్ పద్మావతి మాట్లాడుతూ,

ఒంగోలు టౌన్

సమాజ రూపకర్తలు...

విశాలాంధ్ర-చీరాల : నేటి బాలికలు రేపటి సమాజ రూపకర్తలని, ప్రతి విద్యార్థి బాగా చదువుకొని తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని, బాల్య వివాహాలు, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, సమాజ గౌరవం వంటి సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ తాడివలస దేవరాజు అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా పేరాల ఆంధ్ర రత్న

సమాన హక్కులు కల్పించాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఆంధ్రప్రదేశ్ ప్రో.చైల్డ్ గ్రూప్, చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ బాలల సంక్షేమ కమిటీ సహకారంతో గోడ పత్రికను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి కే.శ్యాంబాబు మంగళవారం ఆవిష్కరించారు. బాలబాలికలు ఇద్దరికీ సమాన హక్కులు అందించాలని కోరారు. ఆడపిల్లని బతకనిద్దాం... ఎదగనిద్దాం... చదివిద్దాం... అభివృద్ధి చేద్దాం... అనే ఆలోచన ప్రతి ఒక్కరికి ఉండాలని అన్నారు. వేము రామాంజనేయులు, సూపరిండెంట్ డి.రాణి, సురేష్, వీరాస్వామి ప్యానల్ లాయర్లు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలతో అధిక ఆదాయం

విశాలాంధ్ర-తాళ్లూరు : సాంప్రదాయ పంటలనే కాకుండా రైతులు ప్రత్యామ్నాయ పంటలపై కూడా దృష్టి సారించాలని అప్పుడే వారికి అధిక ఆదాయం లభిస్తుందని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్‌రావు అన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా ఆయన మంగళవారం తూర్పు గంగవరం గ్రామంలో క్యాలీఫ్లవర్ పంట పొలాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసినట్లయితే తక్కువ పెట్టుబడి, పరిమిత వనరుల వినియోగంతో, తక్కువ శ్రమతో మన నేలలు, వాతావరణ పరిస్థితులు,తక్కువ నీటి వినియోగంతో, అధిక ఆదాయాన్ని పొందవచ్చు అని ఆయన తెలిపారు. క్యాలీఫ్లవర్‌తో ఏడాదిలో మూడుసార్లు పంట దిగుబడిని పొందవచ్చు అని ఆయన తెలిపారు. మార్కెట్‌లో మంచి డిమాండ్‌తో పాటు రైతులకు సంవత్సర కాలంలో మూడు దఫాలుగా రూ.70 వేల వరకు ఆదాయం పొందవచ్చు అని తెలిపారు. రైతులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. గ్రామ వ్యవసాయ సహాయకులు సుమ, కృష్ణారెడ్డి, శేషారత్నం పాల్గొన్నారు.

విద్యార్థులంటే ఎంతో ఇష్టం: వడ్డేపల్లి

విశాలాంధ్ర-జెపంగులూరు : విద్యార్థులు అంటే తనకెంతో ఇష్టం అని, వారు సంతోషంగా ఉండటమే తన లక్ష్యమని అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వడ్డేపల్లి వీరనారాయణ అన్నారు. ఈ నెల 26న రిపబ్లిక్ డే సందర్భంగా విద్యార్థులకు తమ ట్రస్ట్ ద్వారా బిస్కెట్లను మంగళవారం ఆయన మండలంలోని ఉన్నత పాఠశాలకు, ప్రాథమికోన్నత పాఠశాలకు, ప్రాథమిక పాఠశాలలకు పంపిణీ చేశారు. తన కుమారుడు అజిత్ కుమార్ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం స్వాతంత్ర దినోత్సవం, రిపబ్లిక్ డే సందర్భాల్లోఅన్ని పాఠశాలలకు బిస్కెట్లు ప్యాకెట్లను పంపిణీ చేస్తానని చెప్పారు. మండలంలోని 45 పాఠశాలల్లో4,100 మంది విద్యార్థులకు బిస్కెట్లు ప్యాకెట్లు పంపిణీ చేసినట్టు చెప్పారు . విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పరికరాలను ఇస్తున్నానని చెప్పారు. విద్యార్థులంతా చక్కగా చదువుకొని , తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని, భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని వీరనారాయణ కోరారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజా రంజక పాలన అందిస్తున్నాడని జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. పోతవరం గ్రామంలో మంగళవారం ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి, సర్పంచ్ శీలం రేణుక సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. తొలుత జడ్పీ చైర్మన్‌ను ఎమ్మెల్యే, ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి దంపతులు పూల బొకే అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం సచివాలయాల వ్యవస్థ ద్వారా తీసుకొచ్చి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాడన్నారు. ఎమ్మెల్యే టీజర్ సుధాకర్ బాబు మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించేందుకే గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం అని చెప్పారు. మండల ప్రత్యేక అధికారి ఎం అంజలా, నలమలపు అంజమ్మ, ఇన్చార్జ్ ఎంపీడీవో ఏబీపీ కుమారి, తహసిల్దార్ అశోక్ కుమార్‌రెడ్డి, నలమలపు కృష్ణారెడ్డి, శీలం రేణుక, శీలం సురేష్, కంచర్ల సుధాకర్, పోలవరపు శ్రీమన్నారాయణ, పోలినేని కోటేశ్వరావు, పేరాల చెన్నకేశవులు, కొంజేటిసురేష్ బాబు, మారెళ్ళ వెంకట శేషయ్య, ఘట్టమనేని అశోక్‌కుమార్, జెట్టి శ్రీనివాసులు, కూనం పూర్ణచంద్రరావు, బోలె అంజనేయులు, మద్దిసాని నాగేశ్వరరావు, అంజిరెడ్డి, మాదాసు రాంబాబు, ఇమ్మిశెట్టి బాలకృష్ణ, బత్తుల ప్రసన్న, మారేడ్డి వీరారెడ్డి, దాకా రాజీవ్‌రెడ్డి, దాకా పవన్ పాల్గొన్నారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి

విశాలాంధ్ర-కనిగిరి : స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు సామాజిక పెట్టుబడి నిధి, ఉన్నతి, స్త్రీ నిధి రుణాలతో పాటు బ్యాంకు రుణాలను సకాలంలో చెల్లించాలని ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. మంగళవారం కనిగిరి మండల పరిధిలోని డిఆర్‌డిఏ వెలుగు గ్రామ సంఘ సహాయకులతో ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం జరిగింది. గ్రామ సహాయకులతో స్త్రీనిధి, ఉన్నతి, సిఐఎఫ్., హెచ్‌డి విఆర్ఎఫ్ , బ్యాంక్ రుణాలు తిరిగి చెల్లించుటకు తగు చర్యలు చేపట్టాలని, ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఏపిఎం జీవరత్నం, కమ్యూనిటీ కొ-ఒర్డినేటర్లు షేక్ మెహబూబ్ బాష, బి సుబ్రహ్మణ్యం, ఎంఎంఎస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

వాహనదారులపై కేసు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని గొట్లగట్టులో హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న 15 మంది వాహనదారులు, ఒక డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసినట్లు కొనకనమెట్ల ఎస్సై కే దీపిక మంగళవారంఒక ప్రకటనలో తెలిపారు. మోటార్ సైకిల్ వాహన శోధకులు హెల్మెట్ లేకుండా ప్రయాణించిన వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని గుర్తు చేశారు. ఈమెతో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ ప్రభుత్వం నిర్దేశించిన ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రయాణం చేయాలని ఎస్ఐ సంపత్ కుమార్ అన్నారు. మండలంలోని సింగనపాలెం గ్రామంలో మంగళవారం రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి ప్రయాణం చేస్తూ పట్టుబడితే జైలుకి వెళ్లడం తప్పదన్నారు. గ్రామాలలో ఎక్కడైనా పేకాట కోడి పందాలు జూదం నిర్వహిస్తే అట్టివారిపై కఠిన చర్యలు తప్ప వ న్నారు. గ్రామాలలో దొంగతనాలు జరగకుండా మహిళా పోలీసులు గ్రామస్తులు సహకారంతో నిరోధించాలని అన్నారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు సంచరిస్తున్నట్లయితే వెంటనే పోలీసు లకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కోడి పందేల శిబిరాలపై దాడులు

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని పెద్ద ఇర్లపాడు గ్రామ శివారులో మంగళవారం కోడి పందేల శిబిరాలపై స్థానిక ఎస్సై ఏ నాగేశ్వరరావు తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. కోడి పందేలు నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.1520 రూపాయలు నగదు 3 కోళ్లను స్వాధీనం చేసుకుని వారిపై కేసులు నమోదు చేశామని తెలియజేశారు.

రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీల్లో సెంట్రల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరులో ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలలో సాయిబాబా సెంట్రల్ స్కూల్ విద్యార్థులు తృతీయ స్థానాన్ని దక్కించుకున్నారు. అండర్ -14 బాలికల విభాగంలో వి నైమిక, డి అద్వైత , అండర్ 17 బాలుర విభాగంలో బి. వేణుగోపాల్, యజ్ఞ సూర్య జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. షీల్డ్ , కాంస్య పతకాలు సాధించారు. ఈ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ జి.వి భాస్కర్ ప్రిన్సిపల్ మహేష్ పాఠశాలలో జరిగిన అసెంబ్లీలో వారిని ప్రశంసించి మెడల్స్ మరియు షీల్డ్‌లను బహుకరించారు. ప్రకాశం జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ సుబ్బారావు విద్యార్థులను అభినందించారు.

సినీగేయ రచయిత దేవకు ఘన సన్మానం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పై దేవ రాసిన పాట 'చండ ప్రచండ వెలుగై..' గీతం 'ప్రైమ్ 9 ఛానల్'లో ఇటీవల విడుదలై అఖండ విజయం సాధించి వైరల్ అయింది. లక్షల వ్యూస్‌తో అద్భుత విజయం సాధించిన సందర్భంగా ఒంగోలు వాకర్స్ మిత్ర మండలి ఆధ్వర్యంలో మంగళవారం అంజయ్య రోడ్డు నందు నూతన సినీగీత రచయిత దేవకిని దుశ్శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'చండ ప్రచండ వెలుగై'..పాట రింగ్ టోన్‌ని సిటిజన్ ఫోరం అధ్యక్షుడు కొల్లా మధు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఒంగోలు నగర వాసి దేవ మంచి సాహిత్యం అందించిన ఈ పాట పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్‌తో పాటు యువతని విశేషంగా ఆకట్టుకుని వైరల్ అయిందన్నారు. ఒంగోలు నగర అభివ ృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ తమ ఆత్మీయ మిత్రుడు దేవ గతంలో కూడా ఎన్నో మంచి రచనలు చేసి ఎన్నో ప్రభుత్వ అవార్డులు, సత్కారాలు అందుకున్నారని తెలిపారు. దేవ అభిమాన సంఘం అధ్యక్షుడు అడపా జనార్ధన్, నైనాల వేణు గోపాల్ , శ్రీనివాస రెడ్డి, మురళీకృష్ణ, తన్నీరు సురేష్, సుబ్బా రావు, శ్రీనివాసరావు, భాను పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు పరిటాల

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మాజీ మంత్రి పరిటాల రవి వర్ధంతి మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పార్టీ మండల అధ్యక్షులు మద్దినేని హరిబాబు ఆధ్వర్యంలో జరిగింది. రవి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.వారు మాట్లాడుతూ పేదవర్గాల అభ్యున్నత కోసం కృషి చేసి వారి హృదయాలలో చిరస్మరణీయంగా నిలిచారని అన్నారు. రంప తోటి అంకారావు,బొడ్డు శంకర్, మాదాల శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, నార్నే మాధవి లత, టీఎన్టీయుసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పావులూరి నారాయణస్వామి చౌదరి, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు పాతూరి సందీఫ్, టీఎన్ఎస్ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మలసాని వంశీకృష్ణ, జాగర్లమూడి వంశీకృష్ణ, షేక్ మక్బూల్ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు మందాడి వెంకటేశ్వర్లు, నలగట్ల సుబ్బారావు, బొడ్డు చంద్రబోస్, పొన్నం భాస్కరరావు, బొడ్డపాటి వీరయ్య, చెరుకూరి శ్రీనివాసులు, సాదినేని వెంకట్రావు, రాయళ్ళ అంజయ్య, పోతురాజు, నాదెండ్ల ఆంజనేయులు, మందాడి సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్యరంగం అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని చౌట గోగులపల్లి పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం ఉత్సాహంగా సాగింది. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు కరపత్రాలను అందజేశారు. సీఎం జగన్ మంచి పరిపాలన అందిస్తున్నారని మళ్లీ ఆయననే సీఎంగా చూడాలని కోరుకుంటున్నామని ఆకాంక్షించారు. నాడు నేడు ద్వారా విద్యా వైద్యరంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.కాపు నేస్తం చేయూత పథకాల ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబన ఏర్పడిందన్నారు. జఫన్య, చెరుకూరి సతీష్ కుమార్, రంగనాయకులరెడ్డి, ఓకే రెడ్డి , బొర్రారెడ్డి ,సుదర్శన్ రాజశేఖర్‌రెడ్డి ,మాలాద్రి, మహేష్ నజీర్ పాల్గొన్నారు.

రసాయన ఎరువుల వాడకం తగ్గించండి

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని సంజీవరావుపేట రైతు భరోసా కేంద్రం నందు శనగ పంటలో డాక్టర్ వైయస్సార్ పొలంబడి కార్యక్రమాన్ని మంగళవారం వ్యవసాయాధికారి విజయ భాస్కర్‌రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ పెట్టుబడి తో ఎక్కువ నికర ఆదాయం నాణ్యమైన దిగుబడి పొందడం, సహజ సిద్ధ వనరులతో సాగు చేయడం, భూసార పరీక్షను బట్టి ఎరువులు వాడుట, సేంద్రియ, వానపాములు ఎరువుల వాడుట - రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుట, విత్తన శుద్ధితో చీడపీడలను నివారించుట, అంతర పంటల ద్వారా మిత్ర పురుగులను వృద్ధి చేయుట, ఎర్ర పంటలను ,లింగాకర్షణ బుట్టలను వాడి పురుగుల ఉనికిని, ఉధ ృతిని గమనించుట, రసాయనకు పురుగు మందుల వాడకాన్ని తగ్గించుట, పర్యావరణాన్ని పరిరక్షించుట, మొదలైన ముఖ్య సూత్రాలను రైతులకు వివరించారు. వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ వ్యవసాయ నాయకులు వెంకటరవి , రైతు సోదరులు పాల్గొన్నారు.

రేపు దేశనాయకుల విగ్రహాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-తాళ్లూరు : మండల కేంద్రమైన తాళ్లూరులోని మండల పరిషత్ కార్యాలయాలు, ప్రభుత్వ వైద్యశాల వద్ద దేశ నాయకులు, మహోన్నత వ్యక్తుల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం ఈ నెల 26న నిర్వహించబడుతుందని నిర్వాహకులు తెలిపారు .తాళ్లూరు కు చెందిన మాజీ సర్పంచ్ యిడమకంటి పెద్దిరెడ్డి కుమారుడు బెంగుళూరులో నివాసం ఉంటూ పిసి బ్రౌన్ సేవా సమితి ఆధ్వర్యంలో యిడమకంటి లక్ష్మీరెడ్డి తమ సొంత నిధులతో పొట్టి శ్రీరాములు, టంగుటూరి ప్రకాశం పంతులు, మదర్ థెరెసా, ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాలను ఏర్పాటు చేయించారన్నారు.

బాలికలను ప్రోత్సహించండి

విశాలాంధ్ర-పెద్దారవీడు : స్థానిక కస్తూరిబా గాంధి గురుకుల పాఠశాలలో మంగళవారం జాతీయ బాలికల దినోత్సవము కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పి లలితసలోమిని, ఎం లక్ష్మీదేవి, ఎన్ అంజమ్మల ఆధ్వర్యంలో బాలికలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బాలికల విద్యపై, బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. బాలికలను అన్ని రంగాల్లో రాణించేందుకు తల్లిదండ్రులు, మేథావులు ప్రోత్సహించాలన్నారు. సచివాలయ మహిళా పోలీసు భారతి, అంగన్‌వాడీ కార్యకర్త జి సావిత్రి, దుర్గా రాణి, నాగమ్మ, వీరనారాయణమ్మ, కెజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

'విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు'

నినదించిన సీపీఐ, ఏఐటీయూసీ, ప్రజాసంఘాలు

విశాలాంధ్ర-కనిగిరి : విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని నేతలు నినదించారు. ఎన్నో పోరాటాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ యోజన ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేశారు. దీక్ష శిబిరాన్ని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉక్కు కర్మాగారాన్ని పరిరక్షించుకుందామని పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి, రైల్వేలు, రక్షణ , పారిశ్రామిక, విమానయాన, బ్యాంకులను కార్పోరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తుందని మండిపడ్డారు. మోదీ హయాంలో దేశ అభివృద్ధి తిరోగమనడంలో ఉందన్నారు. రాష్ట్రంలో వైసిపి పాలనలో నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక, పంటకు మద్దతు ధర లేక కూలీలకు ఉపాధి పని లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

సీపీఐ సీనియర్ నాయకులు బ్యాంగి సుబ్రహ్మణ్యం, కనిగిరి నియోజకవర్గ సహాయక కార్యదర్శి గులాం హుస్సేన్, మండల కార్యదర్శి జి పి రామారావు, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు గుజ్జుల బాలిరెడ్డి మాట్లాడారు. దీక్షకు తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, వివి మనోహర్రావు, తిరుపాలు, సిపిఐ ఎంఎల్ నాయకులు పాలూరి రమణారెడ్డి, వికలాంగుల హక్కుల వేదిక అధ్యక్షులు ధూళిపాల మల్లికార్జున్ , ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి.సీపీఐ మండల కార్యదర్శి పోతుల ప్రభాకర్, కనిగిరి మండల సహాయక కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఇండ్ల నరసింహారావు, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు పుట్ట సుబ్బారావు, సీపీఐ నాయకులు షరీఫ్, అంబ్రుల్లా ,రమణయ్య, కొండయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు రాము, రమణయ్య, మహేష్, యేసు రత్నం తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజల చెంతకు చేర్చాలని ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. దర్శి లోని తన కార్యాలయంలో మంగళవారం మండల వైసీపీ సచివాలయ కన్వీనర్‌గా ఎంపికైన మేడికొండ జయంతి ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్, మండల నాయకులు మద్దిశెట్టిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ప్రభుత్వ పథకాలు వివరించి 2024లో వైఎస్ఆర్సిపి గెలుపునకు ప్రతి ఒక్కరు క ృషి చేయాలని అన్నారు. ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి, జడ్పిటిసి తాతపూడి మోజేష్ రత్నం రాజు, బిజ్జం వెంకటసుబ్బారెడ్డి, జిల్లెల మూడీ శివయ్య, బద్రి సుబ్బారెడ్డి, దాసరి మురళి, మందలపు రాధా, గులూరు రామాంజి, వరగాని బాలసుందర్రావు, కుంచాల నాగరాజు, అంబటి వెంకటేశ్వరరెడ్డి, గోపనబోయిన పిలుపురాజు, మందలపు అశోక్, వెంకటరావు, మేడికొండ కృష్ణ, గురజాల కృష్ణ, నంబూరు శ్రీను, ఉల్లగల్లు సర్పంచి జనమాల నాగేంద్రం పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలులో ఒక్క రోడ్డైనా వేశారా?

బాలినేనిపై టీడీపీ నేతల ధ్వజం

విశాలాంధ్ర-ఒంగోలు: నగరంలో అన్ని విశాలమైన రోడ్లు వేయించింది మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అని, ఐదు సార్లు ఎమ్మెల్యేగా చేసిన బాలినేని శ్రీనివాసులరెడ్డి ఒక్క రోడ్డు వేయలేదని టిడిపి నాయకులు ఎద్దేవా చేశారు. స్థానిక ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశం జరిగింది. ఏఎంసీ మాజీ చైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, టీడీపీ ఒంగోలు నగర అధ్యక్షులు, కొటారి నాగేశ్వరరావు, పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి బండారు మదన్, ప్రకాశం జిల్లా మహిళా అధ్యక్షులు రావుల పద్మజ, ఒంగోలు మండల అధ్యక్షులు నల్లమోతు గంగాధర్,గుర్రాల రాజవిమల్,మున్సిపల్ కార్పొరేటర్స్ అంబూరి శ్రీను, తిప్పరపల్లి రవితేజ,పెద్దిశెట్టి చంద్ర,పాటిబండ్ల రాజశేఖర్ తదితరులు పాల్గొని మాట్లాడారు. ఒంగోలులో వైసీపీ నేతలు దామచర్ల జనార్ధన్ పై అవాస్తవాలు మాట్లాడటాన్ని ఖండించారు. బాలినేనికి అభివృద్ధి చేయడం చేతకాక తన నాయకులతో దామచర్ల జనార్ధన్ పై అవస్తవాలు మాట్లాడిస్తున్నారని ధ్వజమెత్తారు. ఒక్క డబల్ రోడ్డు ఐనా వేసారా అని ప్రశ్నించారు.చర్చకు రావాలని సవాలు విసిరారు. టిడిపి ప్రభుత్వ హయాం లో కర్నూల్ రోడ్డు కి రూ.25కోట్లు మంజూరు చేయించి 4లైన్లు గా మార్చి సెంటర్ లైట్ డివైడింగ్ పెట్టింది ఏవరు అని ప్రశ్నించారు. కొత్తపట్నం కి రూ.20కోట్లు మంజూరు చేపించి రోడ్డు ని డబల్ రోడ్డు గా మార్చింది ఏవరు, అద్దంకి బస్టాండ్ నుండి బైపాస్ వరకు 4 లైన్లు గా 5కోట్లతో మంజూరు చేపించి పూర్తి చేసింది ఏవరు, పాదర్తి నుండి రాజుపాలెం వరకు డబల్ రోడ్డు నిర్మాణం కోసం రూ.6.50కోట్లు ,త్రోవగుంట నుండి కరవాది వరకు రూ.6.20కోట్లు, కారుమంచి నుండి ఈతముక్కల వరకు డబల్ రోడ్డు నిర్మాణం కోసం రూ.10కోట్లు మంజూరు చేయించి పూర్తి చేసింది ఏవరని ప్రశ్నించారు. మల్లవరం డ్యామ్ నుండి మిగిలిన 30 శాతం పనులు పూర్తిచేసి అమృత పథకం కింద అందించాల్సిన తాగునీరు ఒంగోలు పట్టణానికి అందించమని కోరితే అవాస్తవాలు మాట్లాడటం దుర్మార్గమన్నారు.

మళ్లీ అధికారం వైసీపీదే: తేళ్ల

విశాలాంధ్ర-సంతనూతలపాడు : టీడీపీకీ ఒంటరిగా పోటీ చేసే దమ్ముందా అని 40వ డివిజన్ వైసీపీ కార్పొరేటర్ తేళ్ల చంద్రశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. తొలుత టీడీపీ నాయకులు వైసీపీ ప్రభుత్వాన్ని , సీఎం జగన్, మంత్రులను విమర్శించడం మానుకోవాలని హితవు పలికారు. జగన్ సచివాలయాలు ఏర్పాటుచేసి గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం స్థాపించారని, నవరత్నాల పథకాల ద్వారా బడుగు బలహీన వర్గాల అందరికీ అనేక సంక్షేమ పథకాలు అందించి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రజలలో పొందుతున్న ఆదరణ చూసి ప్రతిపక్ష టీడీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారని మరల తిరిగి అధికారం వైసీపీ ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలను మోసగించి దోచుకున్న టీడీపీ నాయకుల మాటలు నమ్మే పరిస్థితి లేదనే అన్నారు. ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ,సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు 2024 లో అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నారని జోస్యం చెప్పారు. రావూరి శ్రీనివాసరెడ్డి, బండి శ్యామ్ సుందర్‌రెడ్డి, వి నారాయణ, ఎం మహేశ్వర్‌రెడ్డి, పి ఆదాము, పి శ్రీనివాస్‌రెడ్డి, టి తిమోతి, టి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇమామ్ హుసేన్ జయంతి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సీఎస్‌పురం మండలం కోవిలంపాడు గ్రామానికి చెందిన మాజీ కో ఆప్షన్ షేక్ ఇమామ్ హుసేన్ 82వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఆయన విగ్రహానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎస్‌పురం మండల అధ్యక్షులు మూడమంచు వెంకటేశ్వర్లు ముందుగా టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి తండ్రి వైవి పోలిరెడ్డి కోవిలంపాడు గ్రామ సర్పంచి షేక్ బుజ్జి తండ్రి షేక్ ఇమామ్ హుసేన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,నీతి నిజాయితీకి మారుపేరు ఇమామ్ హుసేన్ అని ఆయన కొనియాడారు. వైసీపీ ముస్లింమైనార్టీ రాష్ట్ర కార్యదర్శి షేక్ బుజ్జి, అమడసాని బాలకేశ్వరరెడ్డి, చెన్నకేశవరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, దొనపాటి మాధవరెడ్డి, పాలపర్తి నారాయణరావు, శివనారాయణరెడ్డి, భూమిరెడ్డి సూరి, ఎలిక బుజ్జి, ఎ అంకయ్య, ఎస్‌కె కాశింపీరా, ఎస్‌కె మస్తాన్, గఫూర్, నాగూర్, మహ్మద్ రఫీ, సిరాజ్, నాయబ్‌రసూల్, ప్రభాకర్, ప్రసాద్, రాజారత్నం, చిరంజీవి, నాగేంద్ర, వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆడపిల్లలపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-పామూరు : స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, బొంపెద్దిపాడు యూపీ పాఠశాలలో స్వయంకృషి సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం బాలికల దినోత్సవం నిర్వహించారు. అంగన్వాడి సూపర్వైజర్లు దేవా కృపావరం, పద్మజ మాట్లాడుతూ బాలికల చదువు భవిష్యత్తుకు వెలుగన్నారు. సరోజినీ నాయుడు, సావిత్రిబాయి పూలే లను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. భారత్ ప్రభుత్వం నేషనల్ గర్ల్ డెవలప్మెంట్ మిషన్ పేరుతో ఆడపిల్లలపై ప్రత్యేక దృష్టి సాధించిందని అన్నారు. సమాజంలో బాలికల సంరక్షణ పట్ల అవగాహన కల్పించడానికి బాలికల హక్కులు, ఆరోగ్యం, విద్య సామాజికంగా ఎదుగుదల అంశాలపై అవగాహన కల్పించడానికి ప్రతి ఏడాది జాతీయ బాలిక దినోత్సవం నిర్వహిస్తున్నారన్నారు. స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు ఎస్‌కె నాయబ్ రసూల్ మాట్లాడుతూ ప్రస్తుతం జనాభా పెరుగుదల్లో పురుషుల కంటే మహిళల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని అది భావితరాలకు ప్రమాదమని అన్నారు. బాలికల అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అనేక పథకాలు ప్రవేశ పెట్టారని ఆ పథకాలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని బాలికలు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు.

అరాచకపాలన అంతం కావాలి: టీడీపీ

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం టీడీపీ మండల అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామపార్టీ అధ్యక్షులు గుమ్మా కొండయ్య అధ్యక్షతన ఇదేంఖర్మ అనే ప్రోగ్రాంని ప్రారంభించడం జరిగింది. తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలన అంతం కావాలంటే ప్రజల్లో చైతన్యం తిరుగుబాటు రావాలని ఆయన అన్నారు. వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. రెడ్డెం తిరుపతిరెడ్డి, గాయం రామిరెడ్డి, కోటపాటి శేషయ్య, చీకటి వెంకటసుబ్బయ్య, కొండపురెడ్డి రమణారెడ్డి, చిన్నమరాజు దశరథ, లక్ష్మీనరసరాజు, దారా తిరుపతయ్య, రీగన్, దారా నారాయణ, ముప్వ రాజేంద్ర, ఇసాక్, సుదర్శన్, సుంకి సాల కృపయ్య పాల్గొన్నారు.

హామీలు అమలు చేశాం... ఆశీర్వదించండి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ జగన్ అధికారం చేపట్టాక 95 శాతం అమలు చేశారనీ, సీఎంగా తిరిగి పదవి చేపట్టేందుకు ఆశీర్వదించాలని దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ కోరారు. మండలంలోని పసుపుగల్లు గ్రామంలో మంగళవారం ఆ గ్రామ సర్పంచి వరగాని బాల సుందరరావు, ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి. జడ్పిటిసి తాతపూడి మోజెస్ రత్నం రాజు, మండల వైసీపీ యువ నాయకులు బిజ్జం వెంకటసుబ్బారెడ్డి అధ్యక్షతన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం రెండవ రోజు ఉత్సాహంగా సాగింది. గనన్న పాలనలో సంక్షేమ పథకాల అమలులో అవినీతి ఆరోపణలు లేకుండా నేరుగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అగ్రవర్ణ పేదల ఖాతాల్లోకి కోట్లాది రూపాయలు జమ చేసి ప్రభుత్వం వైసీపీ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిళలు వృద్ధులు వికలాంగులతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.పేద ప్రజల సంక్షేమ లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. రాష్ట్రంలో కులం మతం పార్టీలు వర్గాలు అనే వివక్షత లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని ఆయన అన్నారు. సచివాలయ కోఆర్డినేటర్ మేడికొండ జయంతి, ముళ్ళమూరు సొసైటీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరెడ్డి, బద్రి సుబ్బారెడ్డి, ఓగులూరు రామాంజి, చొప్పరపు వెంకటేశ్వర్లు, జనమాల నాగేంద్ర పిచ్చయ్య, వేముల పద్మావతి శ్రీనివాసరావు, జిల్లెలముడి శివయ్య, గోపన బోయిన పిలుపు రాజు, చింతా వెంకట శ్రీనివాసరెడ్డి, గర్నెపూడి ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైకు సన్మానం

విశాలాంధ్ర-తాళ్లూరు : ఎస్సైగా విధుల్లో చేరిన బి ప్రేమ కుమార్‌ను మంగళవారం వైసీపీ నాయకులు అభినందించారు. మండల కో ఆప్షన్ సభ్యులు కరీముల్లా, విఠలాపురం మాజీ సర్పంచ్ అంజిరెడ్డి, తదితరులు ఎస్సైను శాలువా తో సన్మానించారు.. విఠలాపురం, రమణాలవారిపాలెం గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు ఎమ్మెల్యే సాయం

విశాలాంధ్ర-మార్టూరు : బాధితులకు టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అండగా ఉంటారని క్యాంపు కార్యాలయ ఇన్‌ఛార్జి కామేపల్లి హరిబాబు అన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మద్ది సీతాదేవి నగర్‌కు చెందిన వల్లపు పెద్ద ఆంజనేయులు గృహం పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది. ఆ కుటుంబం కట్టుబట్టలతో రోడ్డున పడ్డారు.

విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మానవత్వంతో ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు 50 వేల రూపాలయ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. టీడీపీ నాయకులు మంగళవారం దగ్ధమైన గృహాన్ని పరిశీలించి ఆంజనేయులను పరామర్శించారు.

'వరికూటి' మాకొద్దు!

భగ్గుమన్న అసమ్మతి వర్గం

విశాలాంధ్ర-కొండపి : నియోజకవర్గానికి ఇంచార్జిగా వరికూటి రాకతో వైసిపి రెండు వర్గాలుగా చీలిపోయింది. పార్టీని నమ్ముకున్న వ్యక్తులను దూరం పెట్టించి తన వెనుక 10 మంది కూడా లేని వ్యక్తులకు పెత్తనం ఇచ్చి నిజమైన నాయుకులకు విలువ లేకుండా చేసిన వరికూటి మాకొద్దు అంటూ ఆ పార్టీ నేతలు విమర్శించారు. యోజక వర్గ కేంద్రం అయిన కొండపి లో వైఎస్ఆర్సీపీ పార్టీ కార్యాలయం వద్ద సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ఇంఛార్జి వరికూటి వలన ఇబ్బంది పడ్డ, పడుతున్నా సర్పంచులు,మండల కన్వీనర్లు, ఎంపిటిసిలు, జెడ్పిటిసి లు పాల్గొన్నారు. వీరందరూ ఒకటే తాటిపై నిలబడి వరికూటి మాకొద్దు అని భాహిరంగ వ్యాఖ్యలు చేస్తున్నారు. అధిష్టానం బి ఫామ్ వరికూటి కి ఇస్తే మేము అందరం కలిసి మా తరుపున ఒక మంచి వ్యక్తిని ఇండిపెండెంట్ గా నిలబెట్టి ... గెలిపించి జగనన్నకు కానుకగా ఇస్తాంఅన్నారు. రాష్ట్ర యాదవ మహాసభ సభ్యులు బొట్ల రామారావు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ అరుణ,కొండపి సొసైటీ చైర్మన్ బొక్కిసం ఉపేంద్ర చౌదరి, మర్రిపుడి మండల కన్వీనర్ బోధా రమణారెడ్డి, బిసి సంగం నాయకులు నాగయ్య , ఎంపిటిసిలు, జెడ్పిటిసి,6 మండలాల సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : రిపబ్లిక్ డే సందర్భంగా ఉప్పుగుండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో స్థానిక షటిల్ ఫ్రెండ్స్, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షటిల్ పోటీలను మంగళవారం యూనియన్ బ్యాంక్ మేనేజర్ నవనీత్ కుమార్ ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోవటములను సమానంగా స్వీకరించాలన్నారు. క్రీడలతో దేహదారుఢ్యం పెంపొందుతుందన్నారు. మానసికల్లాసానికి మానసికో ల్లాసానికి క్రీడలు దోహదపడతాయన్నారు. తొలిరోజు దాము ఫ్రెండ్స్ ఒంగోలు వెంకటేశ్వర ఫ్రెండ్స్ తిమ్మసముద్రం మధ్య జరిగాయి. పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 3,116లు రెండో బహుమతి 2,116లు మూడో బహుమతి 1,116 అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు కొంజేటి వెంకట సురేష్‌బాబు, సామాజిక సేవా కార్యకర్త తెలగతోటి శామ్యూల్, ఎంపీటీసీ ముప్పంగి వెంకట్రావు, వాసవి క్లబ్ అధ్యక్షులు దేసు రవి సుధాకర్, కత్తి రాజేష్, షేక్ వలి, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాక్షస పాలన: టీడీపీ

విశాలాంధ్ర-వెలిగండ్ల : రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని ప్రజలను మభ్యపెడుతూ ప్రజలను భయభ్రాంతులను గురిచేస్తూ సంక్షేమ పాలనతో రాష్ట్రాన్ని అప్పులు పాలు చేస్తున్న జగన్ మోహన్‌రెడ్డిని ఇంటికి సాగనంపాలని తెలుగుదేశం మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, గవదకట్ల మాల కొండయ్య, నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి అన్నారు. కంకణంపాడు పంచాయతీ పాపిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. యద్దనపూడి సాల్మన్ రాజ్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కసునూరి మౌలాలి, హరికృష్ణ, తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్‌రెడ్డి, కొండు భాస్కర్‌రెడ్డి, చందా బాలకాశిరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు బొప్పారాజు లక్ష్మీ నారాయణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కె వెంకటేశ్వర్లు, వెన్న రమణారెడ్డి, ఆవుల మాల కొండారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు మేడం మహేష్‌రెడ్డి, బూత్ ఇంచార్జి పుల్లా రెడ్డి, మాలకొండయ్య, రాయల్ల మాల్యాద్రి, బత్తుల వెంకట నారాయణ, పంచాయతీ ఐటీడీపి నాసర్‌వలి, మాల్యాద్రి, కోటికల్ కొండయ్య, బాలనారాయణ (నల్లబాలు), కామిరెడ్డి, కోశోర్, మాల్యాద్రి, ఐటీడీపి నల్లబోతుల నాగరాజు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించేందుకే జాతీయస్థాయిలో పరీక్ష

విశాలాంధ్ర-చీరాల : కెఎల్ యూనివర్సిటీ విజయవాడ, హైదరాబాద్ క్యాంపస్‌లో 2023-2024 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంజనీరింగ్, పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సుల ప్రవేశాలకై జాతీయ స్థాయిలో ప్రతిభా పరీక్షను నిర్వహించ నున్నట్లు అడ్మిని స్ట్రేషన్ విభాగ డైరెక్టర్ డాక్టర్ జె శ్రీనివాసరావు వెల్లడించారు. డిసెంబరు 22 నుంచి 26 వరకు జరిగిన మొదటి దశ పరీక్షకు దేశ వ్యాప్తంగా, 75వేలమంది హాజరయ్యారని, రెండవ దశ ఫిబ్రవరి 3, 4, 5, 6తేదీలలో నిర్వహించనున్నామనీ, లక్షమందికి పైగా దరఖాస్తు చేసుకున్నారని డైరెక్టర్ వెల్లడించా రు. చీరాలలోని "శ్రీమేధావి జూనియర్ కళాశాల" ఆవరణలో, మంగళవారం విద్యార్థుల కొరకు ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ప్రతిభా పరీక్షలలో ప్రతిభ కనబరిచిన వారికి రూ.100 కోట్ల మేరకు, మెరిట్ స్కాలర్ షిప్స్ అందజేయనున్నట్లు ఆయన వివరించారు.

केनरा बैंक Canara Bank Syndicate

బాలానగర్ బ్రాంచ్ డోర్ నం.6-3-144, మొదటి అంతస్తు, జహనారా కరీం కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, బాలానగర్, హైదరాబాద్-500 012. ఫోన్: 040-23774356/2762/1701 ఇమెయిల్: cb0625@canarabank.com

డిమాండ్ నోటీసు [సెక్షన్ 13(2)]

13.10.2021 నాటి డిమాండ్ నోటీసులకు బదులుగా ఈ డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13 (2) కింద నోటీసు. బ్యాంకు పేరిట మీ ద్వారా సంబంధిత పత్రాలను అమలు చేస్తూ ఈ కింద షెడ్యూల్లో వివరంగా పేర్కొనబడిన ఆస్తులను తనఖా పెట్టడం ద్వారా ఈ కింద తెలిపిన రుణ/పరపతి సౌకర్యాలను మీరు వినియోగించుకున్నారు. మీరు బకాయిలను చెల్లించడంలో విఫలమైనందున నిర్దిష్ట నియమనిబంధనల ప్రకారం బ్యాంకు రుణ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించినది. అందుచేత మొత్తం బకాయిలను చెల్లించవలసిందిగా మీకు విజ్ఞప్తి చేస్తూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) కింద ఈ నోటీసు జారీ చేయడమైనది.

టు, రుణగ్రహీత/హామీదారు/తనఖాదారు: ఎం/ఎస్. శ్రీవే ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, 101/ఎ 3వ అంతస్తు, అక్షర బుక్ స్టోర్ ఎదురుగా, జర్నలిస్ట్ కాలనీ, రోడ్ నం.:70, జూబ్లీ హిల్స్, హైదరాబాద్, తెలంగాణ - 500033. 2. శ్రీ. మండవ వెంకట రఘునాథ్ (హామీదారు) తండ్రి శ్రీ మండవ రమేష్ బాబు హెచ్. నెం.8-3-231/డబ్ల్యు/42, 401, లక్ష్మి హెరామ్స్, రోడ్ నెం.2, జూబ్లీ హిల్స్, హైదరాబాద్ 500 045. 3. శ్రీమతి. వెంపరాల లోహిత (హామీదారు) భర్త శ్రీ. మండవ వెంకట రఘునాథ్ హెచ్. నెం.8-3-231/డబ్ల్యు/42, 401, లక్ష్మి హెరామ్స్, రోడ్ నెం.2, జూబ్లీ హిల్స్, హైదరాబాద్ 500 045. 4 శ్రీమతి. మండవ లక్ష్మి నాయకమ్మ (తనఖాదారు& హామీదారు) భర్త రమేష్ బాబు, డి.నం.8-294, విజయ బజార్, హర్ష డిగ్రీ కళాశాల పక్కన, ఒంగోలు, ప్రకాశం, పిన్-523001.5. శ్రీ. ఆర్. శ్రీకాంత్ రెడ్డి (తనఖాదారు& హామీదారు) తండ్రి శ్రీ ఆర్. నరసింహా రెడ్డి, ఫ్లాట్ నం. 301 బ్లాక్ నెం.1, సాయి డ్రీమ్ కాస్ట్లే, నిజాంపేట్ రోడ్, శ్రీ హెలాలిస్టిక్ హాస్పిటల్, కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి, కెవి రంగారెడ్డి, తెలంగాణ-500085.

జమ అయిన మరియు తాజా వర్తించే వడ్డీ మరియు ఇతర ఖర్చులతో పాటు మొత్తం బకాయి: రూ.13,88,57,631.19 (పదమూడు కోట్ల ఎనభైఎనిమిది లక్షల యాభై ఏడు వేల ఆరు వందల ముప్పై ఒక్క రూపాయల పంతొమ్మిది పైసలు మాత్రమే) ఎన్‌పీఏ తేదీ: 29/09/2021. డిమాండ్ నోటీసు తేదీ: 07-01-2023. లోన్ ఎక్కౌంట్ నం.: 0625261005601 (ఓసీసీ/ఓడీబీడీ), లోన్ ఎక్కౌంట్ నం.: 0625753000011 (వర్కింగ్ కేపిటల్ డిమాండ్ లోన్), లోన్ ఎక్కౌంట్ నం.: 0625755000026 (జిఇసిఎల్), లోన్ ఎక్కౌంట్ నం.: (బిజి లిమిట్), లోన్ ఎక్కౌంట్ నం.: (ఎల్‌సి లిమిట్)

హామీగా పెట్టిన ఆస్తుల వివరాలు: చర ఆస్తి: సిల్వలు & దస్త్రం బకాయిల రాకట్టు (టైటిల్ హోల్డర్ పేరు: కంపెనీ)

స్థిర ఆస్తి: 1. షెడ్యూల్-ఎ: ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్-రిజిస్ట్రార్, ఒంగోలు టౌన్, చెన్నకేశవనగర్, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్, ఒంగోలు గ్రామం, సర్వే నం.లు 233/1 & 233/4 మొత్తం విస్తీర్ణం ఎసి.17.17 సెంట్లు, టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ తుది ఎల్.పి.నం.22/2003/ఎస్, ఎల్.ఆర్ ఆర్‌సి. నం.7744/02/ఎస్, తేదీ: 19-04-2003 మున్సిపల్ పరిపాలన విభాగం, హైదరాబాద్, తేదీ: 04-02-2014, ప్లాట్ నం.లు 73 & 76 689.8/9 చదరపు గజాల ఖాళీ స్థలం. హద్దులు: ఉత్తరం: 40 అ॥ల రోడ్డు- ఈ దిశగా 76 అ॥లు, దక్షిణం: 40 అ॥ల రోడ్డు-ఈ దిశగా 76 అ॥లు, తూర్పు: ప్లాట్ నం.లు 75 & 74 ఆధారంగా ఉన్న ఖాళీ స్థలం-ఈ దిశగా 81.8 అ॥లు, పడమర: 40 అ॥ల రోడ్డు - ఈ దిశగా 81.8 అ॥లు. ఈ సరిహద్దుల పరిధిలోని మొత్తం 689.8/9 చదరపు గజాలు లేదా 576.75 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 34.49 చదరపు గజాలు లేదా 28.84 చదరపు మీటర్ల కొలత అవిభాజ్య మరియు అనిర్దిష్ట వాటా.

షెడ్యూల్ బి: షెడ్యూల్-ఎలో పేర్కొన్న స్థలంలో "ఆర్.ఎస్ ఎన్‌క్లేవ్" పేరుతో నిర్మించే ప్రతిపాదిత నివాసిత భవనం (గ్రౌండ్ ఫ్లోర్‌లో 1189 చదరపు అడుగుల విస్తీర్ణం (ప్లింత్ ఏరియా + ఉమ్మడి ఏరియా) ఫ్లాట్ నం.జి-2 . హద్దులు: ఉత్తరం: లిఫ్ట్ & ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్. (టైటిల్ హోల్డర్ పేరు: శ్రీమతి మండవ లక్ష్మి నాయకమ్మ)

2. శ్రీ శ్రీకాంత్ రెడ్డి తండ్రి శ్రీ ఆర్.పి. నరసింహారెడ్డి పేరుతో తెలంగాణ రాష్ట్రం బంజారాహిల్స్ వద్ద, ప్రస్తుతం రోడ్డు నం.5, జూబ్లీహిల్స్ వద్ద ఉన్న 666.66 చదరపు గజాలు లేదా 557.2 చదరపు మీటర్ల కొలతతో టి.ఎస్. నం.5 కు సంబంధించిన సర్వే నం.403/72 భాగంలో బేరింగ్ నం.8-2-293/82/డబ్ల్యు/91/ఎ/2(అనగా 8-2-293/82/డబ్ల్యు/91/ఎ-భాగం) పిటిఐఎన్ నం.1100858452 తో ఉన్న ఇల్లు/ప్లాట్ మొత్తంగా. హద్దులు: ఉత్తరం: హెచ్.నం.8-2-293/82/సి/17 భాగం., దక్షిణం: హెచ్.నం.8-2-293/82/డబ్ల్యు/91/ఎ (అనగా హెచ్.నం. 8-2-293/82/డబ్ల్యు/91/ఎ-భాగం) తూర్పు: 40 అ॥ల వెడల్పు రోడ్డు., పడమర: 8-2-293/82/డబ్ల్యు/91/ఎ/1 (అనగా హెచ్.నం. 8-2-293/82/డబ్ల్యు/91/ఎ-భాగం).
(టైటిల్ హోల్డర్ పేరు: శ్రీ ఆర్. శ్రీకాంత్ రెడ్డి)

సర్ఫేసీ చట్టం సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసుకు లోబడి పైన పేర్కొన్న విధంగా భవిష్యత్ వడ్డీ మరియు యాదృచ్ఛిక ఖర్చులు, వ్యయాలతో మీ ద్వారా బ్యాంకుకు బకాయి పడిన మొత్తం బకాయిని ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించడంలో ఒకవేళ మీరు/ పైన పేర్కొన్న వ్యక్తులు విఫలమైనట్లయితే సర్ఫేసీ చట్టం సెక్షన్ 13, సబ్‌సెక్షన్ (4) లో వివరించిన విధంగా మరియు చట్టంలో తెలిపిన వర్తించే ఇతర నిబంధనల్లో అన్ని లేదా ఏ హక్కునైనా బ్యాంక్ ఉపయోగిస్తుంది. ఇంకా, బ్యాంకు నుంచి ముందస్తు అనుమతి లేకుండా షెడ్యూల్‌లో పేర్కొన్న ఏదైనా హామీగా పెట్టిన ఆస్తులతో ఏ పద్ధతిలోనైనా లావాదేవీలు నెరపకుండా వ్యవహరించకుండా మీరు దీని ద్వారా నిరోధించబడ్డారు. చట్టంలోని ఇతర ఏ నిబంధనల క్రిందనైనా అవసరమైనచో అటువంటి ఇతర చర్యలను లేదా చట్టపరమైన కార్యకలాపాలు చేపట్టడానికి బ్యాంకు హక్కులకు భంగం వాటిల్లకుండా ఈ నోటీసు. హామీగా పెట్టిన ఆస్తులను విడిపించుకోడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, సర్ఫేసీ చట్టం సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది. బ్రాంచ్ రికార్డ్‌లోని చివరిగా తెలిసిన మీ యొక్క చిరునామాకు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కూడా ఈ డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

తేదీ : 07-01-2023, ప్రదేశం : హైదరాబాద్ సం/-అధీకృత అధికారి, కెనరాబ్యాంక్